నుమానుద్దీన్‌కు తలసాని పరామర్శ

సనత్‌నగర్ జామా మసీదు జాఫ్రీ అధ్యక్షుడు సయ్యద్ నుమానుద్దీన్ తల్లి సాజిదా బేగం (58) (మసీదు మాజీ అధ్యక్షుడు దివంగత సయ్యద్ సిరాజుద్దీన్ సతీమణి) అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ శుక్రవారం ఉదయం సనత్‌నగర్ వచ్చి నుమానుద్దీన్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. నుమానుద్దీన్‌ను పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి తదితరులున్నారు. – అమీర్‌పేట్, డిసెంబర్ 8:

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శుభాకాంక్షలు

హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పొన్నం ప్రభాకర్‌ను శుక్రవారం ఆయన నివాసంలో సీతాఫల్‌మండికి చెందిన నాగులూరి కృష్ణకుమార్ గౌడ్ నాగులూరి అరుణ్‌కుమార్‌గౌడ్,నారాయణగౌడ్, హనుమంతరావుగౌడ్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. – సికింద్రాబాద్,డిసెంబర్ 8

రోడ్డు ప్రమాదంలో.. రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్ మృతి

ఖైరతాబాద్, డిసెంబర్ 8 : రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్ మృతిచెందాడు. ఖైరతాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...కర్నూల్ జిల్లాకు చెందిన టి. పాల్ (69) విశ్రాంత తహసీల్దార్. గురువారం మెహిదీపట్నంలో నివాసం ఉండే ఆయన కొడుకు పాల్ చరణ్ ఇంటికి వచ్చాడు. శుక్రవారం కొడుకుకు సంబంధించిన హోండా యాక్టీవాపై లక్డీకాపూల్ మీదుగా సికింద్రాబాద్‌కు బయలుదేరాడు. పోస్టాఫీసు సమీపంలో ఎదురుగా వెళ్తున్న ఆర్మీ వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో అదుపు తప్పి కింద పడి తలకు తీవ్రగాయాలు కాగా, అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ దవాఖానకు తరలించారు. కొడుకు పాల్ చరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయాలి

కాచిగూడ,డిసెంబర్ 8: పెండింగ్‌లో ఉన్న బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయాలని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వర్‌యాదవ్ కోరారు. నూతన సీఎం రేవంత్‌రెడ్డిని రాజేశ్వర్‌యాదవ్ శుక్రవారం మహాత్మ జ్యోతిరావుపూలే ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

ఎమ్మెల్యే లాస్య నందితను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న బోర్డు వైద్య సిబ్బంది, ఎమ్మెల్యే లాస్య నందితకు గిఫ్ట్ అందజేస్తున్న కార్యకర్తలు

అభివృద్ధిని గడపగడపకూ చేరవేస్తా

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత

కంటోన్మెంట్/బొల్లారం: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు ఎప్పటికీ మరవబోమని ఎమ్మెల్యే లాస్య నందిత స్పష్టం చేశారు.ప్రజలందరికీ జవాబుదారీగా పనిచేస్తానన్నారు.అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ మేరకు శుక్రవారం నియోజవర్గ ప్రజలు లాస్య నందితకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.పలు వార్డులకు చెందిన ప్రజలు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లాస్య నందిత నివాసం జనంతో కిటకిటలాడింది.జై సాయన్న, జై లాస్య నందిత అంటూ నినాదాలు మిన్నంటాయి.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నివేదిత,పలువురు సీనియర్ నాయకులు వెంకటేష్,మహిళా నేతలు,ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

● **ఎమ్మెల్యే లాస్య నందితకు కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది శుభాకాంక్షలు**

ఎమ్మెల్యే లాస్య నందితను అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు.జీహెచ్ఎంసీ అధికారులు,బోర్డు మెడికల్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈఈ సుదర్శన్,ఆంజనేయులు,ఏఈ రవీందర్,ఎస్‌పీహెచ్ఓ రాజకుమారి,విశాల రాజ్,నాగార్జున,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కాలేజీలో '75వ ఎన్‌సీసీ డే' వేడుకలు

గౌరవ వందనం సమర్పిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 8 : పద్మారావునగర్‌లోని సర్దార్ పటేల్ కళాశాలలో శుక్రవారం 75వ ఎన్‌సీసీ డే, గోల్డెన్ జూబ్లీ ఏడాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వన్ తెలంగాణ బెటాలియన్ సుబేదార్ మేజర్ సత్యపాల్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1973లో భారత సైన్యంలో ఎన్‌సీసీ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులలో దేశభక్తి, క్రమశిక్షణ, సమర్పణ భావం, సేవా గుణం నేర్పడానికి ఇక్కడ ఇచ్చే శిక్షణ దోహదపడుతుందని ఆయన అన్నారు. అనంతరం డార్జీలింగ్‌లోని హిమాలయ పర్వతరోహణ పూర్తి చేసిన క్యాడెట్ విక్రమ్, తాల్ సేనా క్యాంప్‌లో మ్యాప్–రీడింగ్‌లో కాంస్య పతకం సాధించిన క్యాడెట్ జి.వేణు లను ఆయన సన్మానించి, ప్రశంసాపత్రాలను అందజేశారు. 1993 నుండి 2020 వరకు ఏఎన్ఓగా సేవలు అందించిన డాక్టర్ ఎ.చంద్రయ్యను అభినందించారు. ఎస్‌పీ కళాశాలలో ఎన్‌సీసీ విభాగం చేపట్టిన కార్యక్రమాలను ప్రస్తుత ఏఎన్ఓ బి.జ్యోత్స్న వివరించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల పాలకమండలి కోశాధికారి సూరజ్ సింగ్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.హేమలత, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.అమర్నాథ్ శర్మ, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందన సమర్పణ, క్యాడెట్లు సత్యజిత్, సునీల్‌లు ప్రదర్శించిన 'బంగారు తెలంగాణ' అంశంపై చేసిన డ్రిల్ అందరినీ ఆకట్టుకున్నది.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి

పైపులైన్ పనులను పరిశీలిస్తున్న జలమండలి అధికారులు

బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 8 : చాచానెహ్రూనగర్‌లో తరచుగా డ్రైనేజీ సమస్యలు తలెత్తడంతో ఇటీవల మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నూతన పైప్‌లైన్ ఏర్పాటు కోసం రూ.5.5 లక్షల నిధులను మంజూరు చేశారు. వాటి పనులను శుక్రవారం జలమండలి డీజీఎం శాంక్, మేనేజర్ సంధ్య, బీఆర్ఎస్ నాయకుడు కే.లక్ష్మీపతి ప్రారంభించారు. దీర్ఘకాలంగా ఉన్న సమస్యల పరిష్కారానికి నిధులను మంజూరు చేసిన మాజీ మంత్రి తలసానికి బస్తీవాసులు ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్‌రావు, మురళీకృష్ణ, శ్రీనివాస్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో తనుశ్రీకి గోల్డ్‌మెడల్

కవాడిగూడ, డిసెంబర్ 8: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థిని తనుశ్రీ గోల్డ్‌మెడల్ సాధించింది. రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్‌ను నల్లగొండ జిల్లాలోని ఇండోర్ స్టేడియంలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టోర్నీలో సికింద్రాబాద్‌లోని సెంట్ ఫిలోమిన్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని తనుశ్రీతోపాటు సాయి నితేశ్ అత్యంత ప్రతిభ కనబర్చారు. వీరు గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ లెవల్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యారు. వీరికి గోల్డ్ మెడళ్ల నిర్వాహకులు అందజేశారు.

తనుశ్రీకి గోల్డ్ మెడల్ అందజేస్తున్న నిర్వాహకులు

BEFORE THE HONOURABLE CO-OPERATIVE TRIBUNAL OF TELANGANA STATE AT HYDERABAD
O.P.NO. 17 OF 2023

BETWEEN:
Viswa Bharathi Mutually Aided Cooperative Credit Society Ltd, Regd. No. AMC/HYD(U)MACS 2002(69)/Credit, R/o. # 2-2-1132/10A, Opp: SBI, Shivam Road, New Nallakunta, Hyderabad- 500044. Rep by its Chief Executive Officer.
Sri.K.Dayanand. ...Petitioner
AND
Dr.Laxminath Biyagudem & Another ...Respondents

To:
1. Dr. Laxminath Biyagudem S/o. late B. Danaiah, Occupation: Doctor, Aged about: 61 Years,
2. Divya Biyagudem, D/o. Dr. Laxminath Biyagudem, Occupation: Private Employee, Aged about: 27 Years, Both are R/o. 199, Flat No. 1-D, KJR Complex-1, 1st Floor, Near Diamond Point Hotel, Sikh Village, Secunderabad - 500009.

The above named petitioner filed a petition in OP.No. 17/23 U/S 37(1) of T.S Mutually Aided Co.operative Societies Act 1995 Claiming for Rs. 42,01,863/- (Rupees.Forty Two Lakhs One Thousand Eight Hundred and Sixty Three only) as on 30.06.2023 against all the respondents, and filed a petition IA No.156 of 2023 for taking steps for paper publication in local news paper. The Honourable Co.op Tribunal allowed the IA No. 156 of 2023 on 01.11.2023 and thus posted the matter on 15.12.2023 at 10.30 AM for the appearance of respondents 1 & 2 of the above. If you fail to appear in person or through an Advocate, you will be set ex parte and the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
Sd/- Rahul Kandharkar, Advocate
Office at 3-1-80/A, Esamiya Bazar, Kachiguda, Hyderabad-500027. Mobile: 9908624087.
Email: rahul@rahullawoffices.com

చలి తీవ్రత పెరగడంతో సికింద్రాబాద్‌లోని గాంధీ దవాఖాన రోడ్డులో వెలిసిన దుకాణాలలో శ్వెటర్లు కొనుగోలు చేస్తున్న దృశ్యం